క్లుప్తంగా

జీఓ.14 అమలు చేయాలి

మూసాపేట: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తమ జీతాలను పెంచాలని మూసాపేట డివిజన్ 9వ ఔట్‌సోర్సింగ్ యూనియన్ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.10వేల చాలక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. జీఓ 14 అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శేఖర్, వినయ్, రాజు, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంసీహెచ్ఎస్ అధ్యక్షుడు నలమాల్పు అంజిరెడ్డి

మోతీనగర్: మండుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేసి బాటసారులు, వాహనదారులకు చల్లని మంచినీరు అందించి వారి దాహార్తిని తీర్చాలని ఎంసీహెచ్ఎస్ అధ్యక్షుడు నలమాల్పు అంజిరెడ్డి సూచించారు. గురువారం మూసాపేట డివిజన్ మోతీనగర్ కమిటీ ఆధ్వర్యంలో సుబ్బారావు, లక్ష్మీల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అదే విధంగా ఎంసీఏ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, గురవయ్య, నాగేశ్వరరావు, రామకృష్ణ, సుబ్బారావు, పీవీ గౌడ్, కె.శ్రీలత, శ్రీకాంత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీభవాని భవన నిర్మాణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్‌లోని ఏఐటీయూసీ అనుసంధానం శ్రీభవాని భవన నిర్మాణ సంఘం నూతన కమిటిని గురువారం ఆస్‌బెస్టాస్ కాలనీలోని కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి.బాలజీ, ఉపాధ్యక్షులుగా వీరబోయిన నర్సింహ, ఎస్.మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా ఎండీ యూసుఫ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కె.కాశిం, ఎస్. శ్రీను, కోశాధికారిగా యు. ఆరోగ్యం, సహాయ కార్యదర్శిగా ఆగం రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు, తిరుపతిరావు, కృష్ణరావు, రవి, శ్రీను, రాంబాబు, నాని, సురేష్, దుర్యోధన, శివ, రాజు, గణేష్, ఆంజనేయులు, సూరిబాబు, ముని, ఆంథోని, ఎబె తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న మొయిన్‌ఖాద్రీ

మోతీనగర్: ఆలయాల పునర్ నిర్మాణానికి ధన వస్తు రూపేణా సాయం చేస్తే వేయి జన్మల పుణ్యం లభిస్తుందని శ్రీశివరామాంజనేయ ఆలయ పునర్‌నిర్మాణ ప్రధాన సేవకుడు రమేష్ అయ్యంగార్ పేర్కొన్నారు. గురువారం ఆలయ పునర్ నిర్మాణానికి స్థానికుడైన మొయిన్ ఖాద్రీ రూ.11వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ అయ్యంగార్ మాట్లాడుతూ.. హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనం భారతదేశమని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ మతాన్ని గౌరవిస్తూ ఇతర మతాలను పూజించాలని సూచించారు. కార్యక్రమంలో కండోజర్, కృష్ణ, నర్సింగరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కానుకల పంపిణీ



కానుకలు అందజేస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ తోఫాలను గురువారం కార్పొరేటర్ సబిహా బేగం ముస్లింలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇస్మాయిల్, జావిద్, నజీర్, యోగిరాజు, స్వామి, తాజ్‌బీ, నజీమా తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ కాంటాక్ట్‌తో సమస్యలకు పరిష్కారం

- కాలనీలు, బస్తీవాసులతో సమావేశమవుతున్న కార్పొరేటర్లు, అధికారులు
- నేరుగా సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు



ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల సమస్యలను స్థానికుల నుంచి వినతిపత్రాల ద్వారా అందుకుంటున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, అధికారులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలోని పలు డివిజన్‌లలో పబ్లిక్ కాంటాక్ట్ ప్రోగాం కార్యక్రమం గురువారం పలువురు కార్పొరేటర్లు పాదయాత్రలు చేపట్టి ప్రజల నుంచి సమస్యలను వినతిపత్రం రూపంలో తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ... అన్ని డిపార్టుమెంట్ అధికారులతో ఒక వేదికను పంచుకొంటూ పలు కాలనీల్లో సమస్యలను స్థానికులు, ఆయా అసోసియేషన్ నాయకుల ద్వారా తెలుసుకొని సమస్యలను వెంటనే పరిష్కరింటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి బస్తీ, కాలనీ వారు తమ ప్రాంతాల్లోని సమస్యలను తెలియజేసుకొని పరిష్కరించుకోవాలని తెలిపారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలో..

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ గణేష్ మండపం వద్ద పబ్లిక్ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, అధికారులతో కలిసి వెంకటపాపయ్యనగర్, కాకతీయనగర్, చంద్రమ్మకాలనీ, ఉజ్జయిని మహంకాళినగర్‌లలోని సమస్యను స్థానికుల నుంచి తెలుసుకొని పరిష్కరించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చిన్నోళ్ల శ్రీనివాస్, రాజేషచంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్ డివిజన్ పరిధిలో...

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ, సేవాలాల్‌నగర్, అంబేడ్కర్ నగర్ బస్తీల్లో పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావు సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. బస్తీలో ఉన్న డ్రైనేజీ, వాటర్ పైపులైన్లు, ఎలక్ట్రికల్ పోల్స్ వంటి సమస్యలను అధికారుల దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు డీఈ ఆనంద్, ఏఈ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ మేనేజర్ సలోమి, వర్కు ఇన్‌స్పెక్టర్ వినయ్, హార్టికల్చర్ సమత, ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ సురేష్, వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫతేనగర్ డివిజన్ పరిధిలో...

బాలానగర్: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా పండాల సతీష్ గౌడ్ గౌతమ్‌నగర్‌లో అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ నుంచి వచ్చిన చెత్తాచెదారం తరలించటం లేదని తెలిపారు. అదే విధంగా వర్షపు నీరు ఇళ్లలోకి వస్తోందన్నారు. రోడ్డుపై వాహనాలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వీధి దీపాలు కూడా అనేక ప్రాంతాల్లో వెలగటం లేదన్నారు. యూజీడీ లైన్లు కొత్తవి వేయాలని అధికారులకు తెలిపారు. సమస్యలను త్వరగా పరిష్కరించి ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కె. భిక్షపతి, దత్తరావు, నసీర్, ఎల్లయ్యగౌడ్, విశ్వనాథం, జావేద్, ఏఈ పవన్‌రెడ్డి, జలమండలి అధికారి అనిల్‌కుమార్ ఎలక్ట్రీషియన్ ఖాజా, ట్రాఫిక్ ఎస్ఐ రాజేష్, ఎస్ఐ మావో, పాషా తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ డివిజన్ పరిధిలో...

బాలానగర్: బాలానగర్ డివిజన్ కోమటి బస్తీలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి గురువారం వివిధ విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను స్వయంగా కలిసి సమస్యలు అడిగి, వాటి పరిష్కారానికై కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో మంచి స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మొహమ్మద్ రసీద్, వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్‌కుమార్, ఎస్ఆర్‌పీ నాగేశ్వర్ నాయక్, వర్కు ఇన్‌స్పెక్టర్ రాములు, ఎస్ఎఫ్ఏలు, ఎలక్ట్రికల్ సిబ్బంది, నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలో..



కాలనీ కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, అధికారులు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ ఫేజ్ 1, హెచ్ఎంటీ శాతవాహన కాలనీల్లో జరిగిన కాలనీ పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమంలో గురవారం సంబంధిత అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యలను తెలుసుకుని మాట్లాడారు.డివిజన్‌లోని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాలనీలు, బస్తీల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్నామని అన్నారు. 15 డిపార్టుమెంట్లకు చెందిన అధికారులతో కలిసి కాలనీ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, ప్రశాంతి, మహదేవ్, రతన్‌దేవి, చందు, నరేందర్, సుధాకర్, దాసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలో...

ఓల్డ్‌బోయినపల్లి: కాలనీ కాలనీ ప్రజలతో ముఖాముఖి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నామని ఓల్డ్ బోయినపల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. గురువారం డివిజన్‌పరిధిలోని వల్లభ్ నగర్, విన్‌సిటీ కాలనీ, రామకృష్ణస్కూల్ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడ అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించారు. సమస్యలకు ప్రజల ముందే పరిష్కారం చూపుతుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ, ఏఈ అరవింద్ కుమార్, ఏఈ తేజ, పోలీస్ డిపార్టుమెంట్ సీఫ్ కుమార్, సీఈఓ మైపాల్‌రెడ్డి, ఎలక్ట్రికల లైన్ ఇన్‌స్పెక్టర్ తులసీదాసు, టౌన్ ప్లానింగ్ జశ్వంత్ నవీన్‌కుమార్, స్వామి కృష్ణ, ప్రకాష్ రమేష్ అరుణ నాయకులు పాల్గొన్నారు.

హాస్టల్ సెల్లార్లు కిచెన్లకు కాదు పార్కింగ్‌కు వాడాలి

ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ్ నాయక్



పార్కింగ్ విషయంపై మాట్లాడుతున్న ట్రాఫిక్ జాయింట్ సీపీ

కేపీహెచ్‌బీకాలనీ: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని హైదర్‌నగర్‌లో కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీకాలనీ హాస్టల్ యజమానులతో ట్రాఫిక్ పార్కింగ్ విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ్ నాయక్ మాట్లాడుతూ.. హాస్టల్ యజమానులందరూ తమ హాస్టల్స్‌లోని సెల్లార్‌ను కిచెన్ కోసం వినియోగించుకోవటం సరికాదన్నారు. హాస్టల్ యజమానులు వారి కిచెన్‌ను సెల్లార్ల నుంచి పై అంతస్తుకు మార్చుకోవాలని సూచించారు. హాస్టల్ యజమానులు, అద్దెకు ఉండే వారి వాహనాల పార్కింగ్ కోసం తప్పని సరిగా పార్కింగ్ స్థలాలను కలిగి ఉండాలన్నారు. తగినంత స్థలం లేకపోతే దగ్గరలోని పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసరావు, కూకట్‌పల్లి ట్రాపిక్ ఏసీపీ ధనలక్ష్మి, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు, ఆర్ఐ భాస్కర్, హాస్టల్ యజమానులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను సకాలంలో చెల్లించండి



జెడ్‌సీకి ఆస్తిపన్ను చెక్కును అందజేస్తున్న సృజనా ఫోరం మాల్ నిర్వాహకులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలోని ఆస్తిపన్ను చెల్లించాల్సిన వారు త్వరగా చెల్లించి కూకట్‌పల్లి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత కోరారు. గురువారం సృజనా ఫోరం మాల్‌కు చెందిన నిర్వాహకులు 3 కోట్ల 37 లక్షల ఆస్తిపన్నును చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆస్తిపన్నును త్వరగా చెల్లించటం ద్వారా కూకట్‌పల్లిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసుకొనే అవకాశం ఉంటుందన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి





మాట్లాడుతున్న బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు. చిత్రంలో ఏసీపీ చంద్రశేఖర్, సీఐ నర్సింగ్‌రావు

పాల్గొన్న అవినాష్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు

భాగ్యనగర్‌కాలనీ: కంటికి కనిపించని మోసగాళ్లతో జాగ్రత్త ఉండాలని.. ప్రతి ఒక్క పౌరుడు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం కూకట్‌పల్లి ఎస్‌కెఎస్‌ఆర్ గార్డెన్‌లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రోజుకు వేలల్లో సైబర్ నేరాలు జరుగుతున్నాయని అన్నారు. సైబర్ మోసగాళ్లు మన కళ్లుకప్పి రాజ్యమేలుతున్నారు. వారి పట్ల అప్రమత్తంగా ఉండకపోతే అంతే సంగతులు అని పేర్కొన్నారు. గతంలో తెలిసిన వారే రకరకాలుగా మోసం చేయటమే గమనించామని తెలిపారు.

◆ ప్రస్తుతం ఆన్‌లైన్‌లో తమకు తెలిసిన వారు కానప్పటికి వారి నుంచి కూడా మనము మోసపోతున్నామని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మోసాలకు తెరలేపి అందిన కాడికి దోచుకుంటున్నారు.

◆ వీటిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటమే కాకుండా వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. తమకు తెలిసిన వారికి కూడా సైబర్ నేరాలపై తెలియపర్చాలన్నారు. సైబర్ నేరాలు అరికట్టడంలో యువత నడుం బిగించాలని సూచించారు. స్టాలిన్ సినిమాలో హీరో చూపించనట్లు ఒకరికి తెలిస్తే మరో ముగ్గురికి చెప్పాలి అనే విధంగా ఈ సైబర్ నేరాల పట్ల అదే తరహాలో అవగాహన కల్పిస్తే తప్ప సైబర్ నేరాలు అరికట్టలేమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీపీ చంద్రశేఖర్, కూకట్‌పల్లి సీఐ నర్సింగ్‌రావు, ఎస్సైలు శంకర్, రామకృష్ణ, ప్రేమ్‌సాగర్, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధి భానుమూర్తి, దిల్‌సే వలంటీర్ సుప్రియ, అవినాష్ కళాశాల ప్రొఫెసర్ అఖిల, సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



గరీబ్ నవాజ్ మసీదులో నిర్వహించిన ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: రంజాన్ మాసం పర్వదినం పురస్కరించుకొని ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఖాజా నగర్‌లోని మజీద్-ఏ-గరీబ్ నవాజ్ మసీదులో నిర్వహించిన దవాల్-ఏ-ఇఫ్తార్ విందు కార్యక్రమంలో గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేషగౌడ్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వటం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. మైనార్టీలో సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. వారికి ఎటువంటి లోటు లేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలన్నారను. రాష్ట్ర ప్రభుత్వం మసీదులు, ఈద్గాల అభివృద్ధి, మరమ్మతులకు నిధులు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఆల్విన్‌కాలనీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, నాయకులు బోయా కిషన్, వెంకట్‌నాయక్, జాన్, కట్టా శ్రీనివాసరావు, అగ్రవాసు, దుర్గేష్, మొహమ్మద్ షరీపుద్దీన్, షౌకత్ ఆలీ మున్నా, షబ్బీర్, ఇస్మాయిల్, ఫజర్, ఎండీ సుల్తాన్, సయ్యద్ ఫియాజ్, ఎండీ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి

మోతీనగర్: వివేకానందనగర్‌లోని 8,9 రోడ్లలో నిర్మిస్తున్న కొత్త సీసీ రోడ్డు పనులను గురువారం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీసీ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన మెటీరియల్‌తో పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధించిన కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జగన్, యాదగిరి, రవీందర్‌రెడ్డి, రామాంజనేయులు, సీనియర్ నాయకులు ఇస్మాయిల్, యోగిరాజు, స్వామి, నజమా తదితరులు పాల్గొన్నారు.

బాటసారుల దాహార్తిని తీర్చడం అభినందనీయం

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీకాలనీ రోడ్డు నం.5, పార్కు వద్ద శివ వాయు పుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం స్థానిక కార్పొరేటర్ శిరీష బాబూరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి యువకులు చక్కటి ఆలోచన చేసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పవన్ కుమార్, రంగమోహన్, జాన్, దినేష్, వాసు వర్మ, నళినికాంత్, రవికాంత్ రెడ్డి, శ్రీధర్, శివ ప్రసాద్, సయ్యద్ ఇబ్రహీం, అంబటి గోపి, తదితరులు పాల్గొన్నారు.

పటేల్‌కుంట పార్కు పనులు త్వరగా పూర్తి చేస్తాం

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్‌లోని పటేల్‌కుంట పార్కులో రూ.1.8కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వాకింగ్ ట్రాక్, టాయిలెట్స్ బ్లాక్ పనులను వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో గురువారం మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్కులో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రోజాదేవిల దృష్టికి తీసుకెళ్లి పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో త్వరగా చేపట్టి త్వరగా పూర్తి చేసేలా కృషి చేస్తానన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున్

ఓల్డ్‌బోయిన్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడిగా కావేటి మల్లికార్జున్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కావేటి మల్లికార్జున్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కార్యదర్శి దండుగుల యాదగిరి, సత్యం శ్రీరంగం, వెంగళరావులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలు వమ్ము పోకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

చండీహోమం, ప్రత్యేక పూజలు

ఓల్డ్ బోయిన్‌పల్లి: అమావాస్యను పురస్కరించుకొని అంజయ్యనగర్ రిటైల్ కూరగాయల మార్కెట్లోని కనక దుర్గమ్మ ఆలయంలో గురువారం చండీహోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ, ఆంజనేయ ఆలలయ చైర్మన్ మక్కాల బలరాం, ఆలయ కమిటీ అధ్యక్షుడు మక్కాల అశోక్, సభ్యులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'



ఆస్‌బెస్టాస్ కాలనీలో పాదయాత్ర చేస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు గజ్జల యోగానంద్

ఆల్విన్‌కాలనీ: ప్రజా సమస్యలపై పాదయాత్రలో భాగంగా ప్రజలతో మమేకమవుతూ కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్ కాలనీలో బీజేపీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు గజ్జల యోగానంద్ 34వ రోజు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు వెళ్తున్న ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో పాటు వృద్ధులకు పెన్షన్ల కొరత, కుక్కల బెడద, వీధిదీపాల సమస్య, అంగన్‌వాడీ కేంద్రాలో లోటు, బస్తీ దవాఖానాల కొరత వంటి సమస్యలను ప్రజలు నా దృష్టికి తీసుకు వస్తున్నారని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కి తగిన బుద్ధి చెప్పి బీజేపీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు భూపాలరెడ్డి, ఇంద్రకుమార్‌రెడ్డి, పర్వతాల యాదవ్, ప్రభాకర్ యాదవ్, గోవర్ధన్‌చారి, రాములు, మురళి, నర్సింగ్ రావు, శ్రీశైలం, శ్రీతల, సంధ్య, గంగుల రాజారెడ్డి, సంధ్యారాణి, సుకన్య, లత, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు బీజేపీ



భాగ్యనగర్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్ యాదవ్ చేపట్టిన పాదయాత్ర ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని మాధవినగర్, విజయనగర్ కాలనీ, నవోదయకాలనీల్లో గురువారం బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో తొమ్మిది సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జగరలేదన్నారు. ప్రస్తుతం ప్రజాప్రతినిధులే ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నారని అన్నారు. ప్రశ్నించిన వారిని విమర్శలకు గురిచేస్తూ పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రామరాజు, నరేందర్ రెడ్డి, కుమార్ యాదవ్, రవీందర్‌రావు, కమలాకర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలి




ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు వినతిపత్రం అందజేస్తున్న వాటర్‌బోర్డు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

మోతీనగర్: హెచ్‌ఎండబ్ల్యూఎస్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వేతనాల పెంపునకు సంబంధించిన వినతి పత్రాన్ని గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. వాటర్ బోర్డులో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు జీవో 14/16, 60/21 ద్వారా వేతనాల పెంపుకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఔట్‌సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఇప్పటికే రెండు సంవత్సరాలుగా అనేక పద్ధతుల్లో కృషి చేసినప్పటికి ఫలితం రాలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులకు అమలవుతూ.. జీహెచ్‌ఎంసీలో అమలవుతూ.. వాటర్‌బోర్డులో పనిచేసే వారికి మాత్రమే అమలు కాకపోవడం బాధాకరమన్నారు. ఈనెల 20వ తేదీ అనంతరం ఆందోళనలు, నిరవధిక సమ్మె చేయాలని యూనియన్ నిర్ణయించిందన్నారు. అన్ని స్థాయిల్లో మా న్యాయబద్ధమైన డిమాండ్లకు మద్దతు ఇచ్చి సంఘీభావం తెలిపి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.



సేవా గుణం

రంజాన్‌లో పేదలకు నిత్యావసరాల పంపిణీ



మహ్మద్ అబుల్ రహీం

మోతీనగర్: తండ్రి ఇచ్చిన పాకెట్ మనీతో విద్యార్థి దశలోనే దుస్తులు కొని పేదలకు అందజేశాడు. దుస్తులు అందుకున్న వారి కళ్లలో ఆనందాన్ని చూసి ప్రతి సంవత్సరం రంజాన్‌కు ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. అప్పటి నుంచి ఇలా అల్లాపూర్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ రహీం పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ ఉపవాస దీక్ష, పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో మూడు దశాబ్దాలుగా 21 రకాల నిత్యావసరాలను పంపిణీ చేస్తున్నారు.

రంజాన్ మాసమంతా ఇఫ్తార్..

రంజాన్‌మాస ఉపవాస దీక్షలను పురస్కరించుకొని సుమారు 40 రోజుల పాటు ఇఫ్తార్‌తో పాటు పేదలకు నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్నాడు. నాటి నుంచి నేటి వరకూ ప్రతి సంవత్సరం ఈ సేవా కార్యక్రమం కొనసాగుతోంది. పండుగ సమయాల్లో నిరుపేదలు ఎవరూ కూడా ఖాళీ కడుపుతో ఉండకూడదనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టాడు.